వేద వేదాన్తసార

# శ్రీకాళహస్తీశ్వర ( శివ ) సహస్ర నామావళి

( నిత్యపారయణగ్రంథము )



**సంకలనము**

శ్రీమద్దక్షిణకైలాసస్థాన విశేషసాకార నిరాకారస్వరూపబ్రహ్మ వశిష్టముని
లూతవాతాశనహస్తి ఆటవికభూదేవ నత్కీరకన్యకాద్వయయూదవాదిముఖ్య
ప్రమథగణసాయుజ్యపద స్థానంబైన పూర్వగిరిపశ్చిమద్వారదక్షణ పీఠ
ఉత్తరవాహినింగల ఆలయమందు శిలాప్లక్షవృక్షమూల నివాసంబైన శ్రీమచ్ఛ్రీ
జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళ హస్తీశ్వరస్వామి వారి పూజావిధేయులు
స్థలపతులు, స్థానీకులు, మిరాశీదార్లు శ్రీవారిస్థావరజంగమ స్థితులకు భాద్యులు
అష్టావింశత్యాగమ పరిశోధకులు మహదాచార్య, న్యాయశాస్త్రపట్టభద్రులు

**స్థానంవుత్తు కువూరసదాశివగురుకులు B.A.B.L.**
**ప్రధానఅర్చకులు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం.**

ప్రకాశకులు :

**భరద్వాజ ఆశ్రమము**
**శ్రీకాళహస్తి - 517 644.**

| | | |
|---|---|---|
| ***First Print*** | : | వృషనామ సంవత్సరము<br>ఫాల్గుణ శుద్ధపౌర్ణమి, ఉత్తరానక్షతము<br>**28 మార్చి 2002** |
| ***First Edition*** | : | 1000 copies |
| ***Copy wright*** | : | భారద్వాజ ఆశ్రమము శ్రీకాళహస్తి |
| ***Paper used*** | : | ***Creomove*** |
| ***Size of the Book*** | : | Demy 1\8 |
| ***Size of the Letter*** | : | 13 point |
| ***Number of pages*** | : | 10 + 96 |
| ***Price*** | : | Rs. 40/- |
| ***Published by*** | : | S.M.K.A.Gurukul<br>4-570, Car Street,<br>Sri Kalahasti - 517 644. |
| Copy's available at | : | S.M.K.A. Gurukul<br>No. 4-570, Car Street,<br>Sri Kalahasti - 517 644. |

శ్రీకాళహస్తీశ్వరాయ నమః

శ్రీజ్ఞాన ప్రసూనాంబాయైనమః

## మంగళాచరణం

శ్లో॥ యన్నామస్మరణం సమస్తజగతామైశ్వర్య సంపాదకం
యత్సందర్శన మాశుకోటి జననం ప్రాప్తాఘవిధ్వంసనం ।
వేదైశ్చాపి న శక్యతే నిగదితుం యత్స్వానుభూతే సుఖం
సోఽయం నః పరిపాతు నిత్యకృపయా శ్రీకాళహస్తీశ్వరః

ఏదేవుని నామస్మరణము స్మరించినంత మాత్రముచేత ప్రపంచమునకు సమస్తమగు ఐశ్వర్యములు ఒనగూడగలదో, ఏదేవుని దర్శన మాత్రముచేత కోటి జన్మముల పాపము క్షణములో హరించగలదో, వేదములకు అతీతమైన తత్త్వమును కలిగిన వాడును, ఏ స్వామి సందర్శనముచేత నిజమైనదియు అపరిమితమైన ఆనందము, సుఖము లభించునో అట్టి శ్రీకాళహస్తీశ్వరుని నిత్యకృపను జనులు పొందగలరు.



**BHARADWAJA ASHRAMAM**
*Srikalahasti*

# AN APPEAL

Manuscripts on palm leaf or paper are the works of our ancients sages and wisemen, they are the great treasures inherited by our nation. These are to be preserved for the generations to come. It is a moral obligation of persons who possess them to preserve them for the benefit of all of us.

Probably you, your friends, or your neighbours may have them in possession. You can contribute them to preserve for the sake of our culture, by presenting them to Bharadwaja Ashram, Srikalahasti (A.P.)

The manuscripts will be accepted and acknowledged with the gratitude by the Ashramam and preserved with care and made available to the posterity. The unpublished works found among them will be published in course of time as facilities occur, with due recognition of your gift.

**Bharadwaja Ashramam** invites you to contribute these invaluable manuscripts to its Library.

**Bharadwaja Ashramam** invites Philonthrothic Instutution and persons to join in publishing the National treasure by way of financial support.

## పరిచయము

శ్రీకాళహస్తి దివ్యక్షేత్రము భారతదేశమందు ప్రసిద్ధమైన శైవక్షేత్రము. ఇది దక్షిణకైలాసము, సత్యవ్రత భాస్కరక్షేత్రము, అఖండబిల్వకాననము, విజ్ఞానక్షేత్రము మరియు సద్యోముక్తికర వ్రతక్షేత్రమని స్థలపురాణాదులవలన తెలియుచున్నది. ఈక్షేత్రము సువర్ణముఖరినది తూర్పుతీరమందు వెలసివున్నది.

రోమశమహర్షిచే ఉపదేశముపొంది భరద్వాజమహర్షి ఈక్షేత్రమందు ఆశ్రమము స్థాపించెను. ఈఆశ్రమమునకు పాండవమధ్యముడు అర్జునుడు వచ్చి మహర్షి వలన ధనుర్వేదమును మరియు యుద్ధతంత్రమును అభ్యశించెనని పెద్దలు నుడువుదురు, భరద్వాజమహర్షి సంతతివారు ఈక్షేత్రమందు గురువులై వేదాగమశాస్త్రములను శిష్యులకు బోధించిరి, ఈదేవాలయమునందు వారుఏర్పరిచిన పూజక్రమము నేటికిని జరుగుచున్నది.

భరద్వాజవంశస్తులున్ను ఆగమశాస్త్ర విజ్ఞులున్న శ్రీ దేవి ఉపాసకులును అయిన శ్రీ సదాశివ గురుకులు భరద్వాజ ఆశ్రమమునందలి తాళపత్ర గ్రంథములను శోధించి శ్రీకాళహస్తీశ్వర స్వామివారి సహస్రనామములు మరియు పరివార నామావళులు భక్తులకు నిత్యపారయణమునకై పొందుపరిచియున్నారు. భక్తులు ఈ అవకాశమును సద్వినియోగపరుచకొనగలరని ఆశిస్తున్ననూ.

ఇట్లు

**T. శివాజీ**

కార్యనిర్వహణ అధికారి

శ్రీకాళహస్తిస్వర దేవస్థానము

శ్రీకాళహస్తి



## విషయ సూచిక


| | |
|---|---|
| భారద్వాజుల హృదయము | 01 |
| శ్రీకాళహస్తీశ్వర క్షేత్రమహిమ | 04 |
| కరుణించిన కాళహస్తీశ్వీరుడు | 13 |
| శ్రీవిఘ్నేశ్వరాష్టోత్తరము | 16 |
| సుబ్రహ్మణ్య అష్టోత్తరము | 18 |
| కణ్ణప్ప అష్టోత్తరము | 21 |
| శ్రీకాళహస్తీశ్వర శతనామావళి | 26 |
| శ్రీకాళహస్తీశ్వరుని శతనామములు | 30 |
| శ్రీకాళహస్తీశ్వర త్రిశతి | 32 |
| వేద వేదాన్తసార శ్రీకాళహస్తీశ్వర సహస్రనామ స్తోత్రం – | 39 |
| శ్రీకాళహస్తీశ్వర సహస్రనామావళి | 54 |
| శ్రీజ్ఞాన ప్రసూనాంబికా – శతనామాబ్జ మాలికా | 73 |
| శ్రీజ్ఞానాంబిక శతనామావళి | 77 |
| శ్రీజ్ఞానాంబిక అష్టోత్తరము (మూకకృతము) | 79 |
| శ్రీజ్ఞాన ప్రసూనాంబికాష్టోత్తర శతనామములు (మూకకృతము) | 81 |
| దక్షిణామూర్తి అష్టోత్తరము | 84 |
| మృత్యుంజయ అష్టోత్తరము | 86 |
| భైరవ అష్టోత్తరము | 88 |
| కైలాసనాధ అష్టోత్తరము | 90 |
| లింగా ష్టోత్తరము | 94 |
| మహావిష్ణు అష్టోత్తరము | 96 |
| **అనుబంధము** | |
| *Song and Story at Kalahasti* | 98 |

# అంకితం




ఏవేదంబు పఠించెలూత భుజగంబే శాస్త్రముల్చాచెదా
నే విద్యాభ్యాసం బొనర్చె గరిచెంచే మంత్రం మూహించెభో
ధా విర్చావ విదానముల్ చదువులయ్యాకావు మీపాద సం
సేవ సక్తియెకాక జంతుతతికిన్ శ్రీ కాళహస్తీశ్వరా

సాలీడు, సర్పము ఏనుగ వేదములు చదివినవా శాస్త్రములు అభ్య
సించినవా లేధు. వనచరుడగు తిన్నడు ఏమంత్రముచేత పూజిం
చెను. కాని వాటికి నీమిద భక్తి సేవా తత్పరముతో నీయందు సా
యుజ్యము పడసినవి ఈ క్షేత్రమునకు ఇందువలన శ్రీకాళహస్తి
యని సార్ధక నామధేయము ఏర్పడినది.



Multi
Colour

# సుబ్రహ్మణ్యశాస్త్రి దువ్వూరి

ప్రచురణదాత



రైల్వేలో ఇంజనీరుగా పలుచోట్ల ఉద్యోగ నిర్వహణచేసారు. కామేశ్వరమ్మ, నాగేశ్వరశాస్త్రి పుణ్యదంపతుల నోములపంట. ఆణిముత్యము లకుమార్తెలిద్దరు, కుమారుడు. ఉద్యోగ నిర్వహణలో కీర్తి కాంత నిను వరించినది. ఎన్నోబహుమతులు, సన్మానపత్రాలు పొందారు. విధినిర్వహణలోనే చివరిశ్వాస విడచి జన్మధన్యంచేసుకొన్నారు.

# స్మృతిపథములో

## సుబ్రహ్మణ్యశాస్త్రి దువ్వూరి

కామేశ్వర నాగేశ్వరుల ముద్దుతనయుడుగ
ముదమునొందగ జన్మించినావు
నినుచూచివారెంతమురిసిరో మరిపెంబుతోడ
కన్నవారి కలఫలించెపుత్రోదయంబుతోడ
అందమునయల మన్మథున్ మరచునట్లు
బుద్ధియందుసురుగురుని బోలియుండి
ధర్మమునకు యెట్టివెను కంజవేయకుండ
పలువురిప్రశంసలందు కొంటెవిజన్మధన్యతచెంద
ఉద్వాహమాడితివి హృదయమున
కమలను నిల్పిగురువై విద్యగరిపి
సన్నిహితుడవై స్నేహమునెఱపి
మగువమరువ లేదయ్యో నీచెలిమిశాశ్వితముగ
ఏదేశమేగిన యెందుకాలిడిన
విద్యుక్త ధర్మమున వెలుగొందినావు
కార్యనిర్వహణమందు పొందితివి
బహుమతులు మరెన్నోప్రశంసాపత్రములు
మూడు ముత్యములు పొందితివి నీకడుపుపంటగ
చూచితివి వారి బాగోగులు కన్నులార
పుత్రోత్సాహము పుత్రుడు దయించినాడు కాదంద్రు
నిజపుత్రోత్సాహము కాంచనైతివిశాశ్వితముగన్ను మూసి.

ఇట్లు
నీ హృదయ ‘కమల’

## శ్రీకాళహస్తిక్షేత్రము

# భారద్వాజులహృదయము

శ్రీమద్దక్షిణకైలాసస్థితం జ్ఞానాంబిక పతిం
భరద్వాజ ముఖారాధ్యం భక్తిగమ్యం భజామ్యహం

జ్ఞానప్రదాం జ్ఞానవల్లీం జ్ఞాన విద్యావినోధినీమ్
జ్ఞానాంబికాం హృదిధ్యాయేత్ అజ్ఞానాంధః దీపికాం.

నీలం నాథ నిషాద రాజతనయం శంభు ప్రియం శాంభవం ।
శైవారాధన తత్పరం కుసుమధృక్ శీర్షం తనుర్భూషణమ్ ।
పాణీసంయుతతూణీ మాయూధ ధరం వ్యాఘ్రాజినాలంకృతం ।
వందే స్వర్ణముఖీతటే గిరివరే శ్రీకాళహస్తీశ్వరే ॥
ప్రసన్న కాళహసీశ పాదపద్మమధు వ్రతః
శ్రీమత్కణ్ణా భిల్లేంద్ర శ్రేయసే భూయసే స్తుమే॥

శ్రీకాళహస్తి లోకప్రసిద్ధమైన శివక్షేత్రము. ఇది యావద్భారత శైవక్షేత్రములలో తలమానికమైనది. ఈక్షేత్రము పంచభూతక్షేత్రములలో వాయుక్షేత్రము. ఇచ్చట శివుడు స్వయంభూమూర్తి, వాయు స్వరూపుడు, విరాట్‌మూర్తిగా విలసిల్లుచున్నాడు. ఈ క్షేత్రము దక్షిణ కైలాసమనియు, సత్యవ్రత క్షేత్రమనియు, భాస్కర క్షేత్రమనియు, అఖండ బిల్వ కాననమనియు, సద్యోముక్తికర వ్రత క్షేత్రమనియు, విజ్ఞానక్షేత్రమనియు శివానంధైక నిలయమనియు, స్థలపురాణమునందు చెప్పబడి ఉన్నది.

ఈక్షేత్రమునందు అనాదిగా భారద్వాజవంశస్థులు ఆదిశైవులైన మాపెద్దలు శ్రీజ్ఞానాంబసన్నిధి యందు దంపతులిద్దరు ఆచార్య అభిషేకము చేసుకొని. ఆగమోక్తమైన షట్కాల పూజాలున్ను, అందునాలుగసార్లు అభిషేకమున్ను మరియు అభిషేక ద్రవ్యములన్నియు సగముజ్ఞానాంబకును, మిగిలిన సగము శ్రీకాళహస్తీశ్వరునికిని చేయునట్లు అవిచ్ఛిన్నముగా నిర్వహించుచున్నారు.

శ్రీకాళహస్తీశ్వర స్థలపురాణమందు జగన్మాత జ్ఞానాంబ ఇచ్చట స్వామివారికి పుజా అభిషేకమున్ను నిర్వర్తించినట్లు చెప్పబడినది. ఇందుకు నిదర్శనముగా ఇచ్చట





స్వామి, అమ్మవార్లగర్భాలయములు ఎదురెదురుగానున్నది. కనుక మొదటి అభిషేకము జ్ఞానాంబకున్ను, ఆ తరువాత జ్ఞానాంబ స్వామివారికి చేసినట్లు మాపెద్దలచె నిర్ణయించబడి నేటికిన్ని జరుగుచున్నది. మరియు స్వామి వారికి అభిషేకము చేసినతర్వాత కన్నప్పకు అభిషేకము చేసి మొదటి కాలములో స్వామివారి ప్రసాదము కన్నప్పకు నైవేద్యము పెట్టబడుచున్నది.

అటులనే రెండవ అభిషేకము పరమభక్తుడైన కన్నప్ప జ్ఞానంబకున్ను శ్రీకాళహస్తిశ్వరలకు యొనరించునట్లు చేయుబడుచున్నది. ఈఅభిషేకము తరువాత పరివారదేవతులకు అభిషేక, నైవేద్యములు, నిత్యాగ్ని హోమము, నిత్యోత్సవము చేయబడుచున్నది. దీనిని చూసిన ఆదిశంకరాచార్యుల వారు తమ శివానందలహరిలో.

మార్గావర్తిత పాదుకాపశుపతే రంగస్య కుర్చాయతే
గండూషాంబు నిషేచనం పురరిపోర్దివ్యాభిషేకాయుతే
కించిద్భక్షితమాంస శేషకబళంనవ్యోపహారాయతే
భక్తిఃకింనకరోత్యహోవనచరో భక్తావతంసాయతే

అడివిద్రిమ్మరి యగు తిన్నడు పూర్వజన్మ పుణ్యమున నిను కాంచిన వెంటనే మైమరచి అచంచలమైన భక్తితో పుక్కిట తెచ్చిన జలముతో అభిషేకించెను. ఎంగిలిచేసిన మాంసము నివేదించెను. త్రోవలందు తిరుగు తనకాలిచెప్పులు నీపైనపెట్టి తన కన్ను అర్పించెను. దీనిని నీవు వేదోక్తమైన నైవేద్యము దివ్యాభిషేకము పవిత్రమగు కూర్చవలె స్వీకరించితివి. ఆహా ఎంత చిత్రము భక్తికి సాధ్యముకానిది ఏది. అడివి ద్రిమ్మరి భక్తులలో శ్రేష్టుడైనాడు.

మరియు తన వివేకచూడమణి యనుగ్రంథములో ''ముక్తిసాధన సామగ్ర్యాం భక్తిరేవ గరియసి'' అని తిన్నని భక్తిని ప్రశసించియున్నాడు. అని ఇచ్చట పూజావిధానము ప్రశస్తమని పొగడియున్నారు.

అటులనే మూడవ అభిషేకము ఈదివ్యక్షేత్రమందు, సృష్టికర్తయైన బ్రహ్మచెచేయబడినట్లు ఉచ్చకాలమునందు చేయబడుచున్నది.

పివమ్మటనాల్గనది ప్రదోషకాల అభిషేకము కారణాగమందలి ప్రదోషపటలమందు

అథవక్ష్యేవిశేషేణప్రదోషార్చన విధిఃక్రమః ।
భక్తానాంరక్షణార్థాయ కృతాంతస్యచని గ్రహం ।
కృతః కాలాంతకేనాపి తత్కాలిం రజనీ ముఖం
అస్తమానం సమారభ్యత్రిపాదేన త్రినాడిక ।
ప్రదోషమితి విఖ్యాతం తత్కాలే శివ మర్చయేత్

అనగా సూర్యాస్తమయము తరువాత ఒకటిన్నర గంటలు ప్రదోషకాలము గనుక నిత్యము (బ్రహ్మోత్తర ఖండమునందు చెప్పినట్లు) సకల దేవతలు శివుని సేవకు వచ్చెదరు. ''వాగ్దేవీధృతవల్లికి శతముఖో వేణుం! దధీత్పద్మజస్తాళోన్నిద్రకరో! రమాభగవతీగేయ ప్రయోగాన్వితా! విష్ణుసాంద్రమృదంగవాదన పటుర్దేవ సీమంతాత్స్థితా! స్సేవంతే సమను ప్రదోషసమయే దేవం మృడానీపతిం!'' అనగా ఈ ప్రదోషవేళ పూజసమయమందు సరస్వతిదేవి వీణను, ఇంద్రుడు పిల్లనగ్రోవిని విష్ణుమృదంగమును, బ్రహ్మ తాళమును మరియు లక్ష్మీదేవి సంగీతము ఆలాపించుదురు. ఈ సమయమందు ప్రదోషకాల అభిషేకము నిర్వహించునట్లు అనాదిగా మావంశస్థులచే ఆచరించబడుచున్నది. నేటికిని ఈపూజావిధానము మాచే చేయబడుచున్నది.

ఈక్షేత్రమందు అభిషేకమునకు వేదప్రతిపాదితమగు మాతృదేవోభవ, పితృదేవోభవ అనుటకుప్రతీకగా మొదట జ్ఞానంబకును తర్వాత శ్రీకాళహస్తీశ్వరులవారికి అభిషేకము చేయబడున్నది ఇది అద్వైతతత్వమగు అర్ధనారీశ్వర తత్త్వముగానున్నది ఇవ్విధముగా చేయుటను, ఆదిశంకరులు వారి తమ 'సౌందర్యలహరిలో' 'శివాశక్త్యయుక్తో..' అని బహుధాప్రశించయున్నారు. ఇదియే భారతీయ దాంపత్య జీవనమునకు మూలసూత్రము.

ఈక్షేత్రమందు శ్రీస్వామివారికి భక్తులు సమర్పించిన ఫలపుష్పాదులు ఇచ్చుట సాయుజ్య ముక్తి నందిన కన్నప్ప వద్దనుంచి స్వామికి అర్పించి, కన్నప్ప సన్నిధియందు భక్తులకు ఇచ్చునట్లు మాపెద్దలచే నిర్ణయించబడినది. అటులనే శ్రీజ్ఞానప్రసూనాంబసన్నిధియందు భక్తులు సమర్పించిన ఫలపుష్పాదులు స్థలపురాణములోనున్నట్లు, లక్ష్మీదేవి జ్ఞానాంబను పరదేవతా లలితాంబికగా నెంచి శ్రీచక్రార్చన నిర్వర్తినందువలన, లక్ష్మీదేవి సమర్పించునట్లు మాపెద్దలచే నిర్ణయించబడినది. నేటికిన్ని యిట్లేజరుపబడుచున్నది. ఇందుకు నిదర్శనముగా నేటికిన్ని జ్ఞానాంబకు లలితాత్రిశతి, సహస్రనామములతో కుంకుమార్చన శ్రీచక్రమునందు జరుపబడుచున్నది.

**ఇవ్విధంబుల ఈ ప్రసిద్ధక్షేత్రమునందు. భక్తికిపట్టాభిషేక మున్ను ఆగమమునకు ప్రశస్తస్థానమున్ను స్థల పూరాణోక్తమైనట్లు అభిషేకాదులు నిర్వర్తించుచున్నారు.**

శ్రీకాళహస్తీశ్వర ప్రసీదతు

# శ్రీకాళహస్తి క్షేత్రము మహత్యము

## (1974 కుంభాభిషేకము సంచిక నుండి)

శ్రీకొట్రా వేంకట నృసింహ శాస్త్రి

**శ్లో॥ కైలాసవాసీ భగవాన్ కాళహస్తీశ్వరశ్శివః ।**
**కరోతు నిత్యకల్యాణం కరుణా వరుణాలయః ॥**

ఈ క్షేత్రమును దక్షిణ కైలాసంబని ఆర్యులు వ్యవహరించుచున్నారు. శ్రీకాళహస్తి క్షేత్రమున నుండు శివలింగము పృథివ్యప్తేజోవాయురాకాశములను పంచ లింగములలో వాయులింగంబని పురాణములు నుడువుచున్నవి. కృతయుగంబున వాయు భట్టారకుడు, శ్రీకాళహస్తీశ్వరుని గూర్చి ఘోరతపం బొనర్చి సర్వ వ్యాపిత్వము మొదలగు వరములను పొందుటయే గాక, ఈ శివలింగమునకు వాయులింగంబని లోకమున ప్రసిద్ధి గల్గునట్లు వరమును పొందెను.

అందుచే ఈ క్షేత్రము వాయులింగ క్షేత్రం బనియు ప్రసిద్ధి గాంచెను. ఇందుకు తార్కాణముగా శివుని గర్భాలయమునందలి దీపకళికలలో రెండు జ్యోతులు మాత్రమే సదా చలించుచున్నవై వాయుక్షేత్రం బనుటకు నిదర్శనములుగా నున్నవి.

సహస్ర శిఖరములతో నొప్పుచున్న ప్రసిద్ధ కైలాసము నుండి శివానందైక నిలయంబను నొక్క శృంగంబును, అంబుజాసనుండు తెచ్చి లోకానుగ్రహార్థమై మహేశ్వరుండిచట నివసింప నునిచె నని ఆర్యులందురు...

ప్రసిద్ధంబులగు శివక్షేత్రముల కన్నింటికి శ్రీ కాళహస్తి క్షేత్రము తల మానికంబై వెలసియున్నది.

**''భూమౌ దక్షిణ కైలాసే ప్రవేశాన్ముక్త ఏవ సః''**

అను ప్రమాణము, ఈ స్థల నివాసముచే ప్రాణులకు ముక్తి కరతలామలకమనియు,

''కాశ్యాంతు మరణాన్ముక్తిః''

అను వచనము, కాశ్యాది పుణ్యక్షేత్రములయందు మరణము నొందిననే





గాని ముక్తి లభింపదనియు తెలియజేయు చున్నది.

**''శ్లో॥ కైలాసః పంచధా ప్రోక్తః**
**స్థానైశ్వర్యాది భేదతః'' అని ఆరంభించి,**
**ఉక్తం తేభ్యోఽపి సర్వార్థ సాధనం పంచమం జగుః ।**
**శ్రీమద్దక్షిణ కైలాస స్థానం సర్వజనాశ్రయం ।**
**తపః కర్తుం యతోఽత్రైవ సుకరం నాన్యతో ధ్రువం ॥**

అని సదాశివుడు, జగత్సృష్టి సామర్థ్యసంపాదనార్థమై తపం బొనర్పదలచి తన్ను గూర్చి ప్రార్థించుచున్న విధాతం గాంచి, పంచవిధంబులనొప్పుచున్న కైలాసములలో ప్రాకృత ప్రళయమందు నశింపనిదియు, మచ్చాలాగ్రమందు ధరింప బడిన శివానందైకనిలయంబను శృంగముతో నొప్పుచున్నదియు, అధి భూతంబునం గల శివక్షేత్రముల కన్నింటికి మిన్నయై, విష్ణ్వింద్రాది పూజింబై, స్వయం వ్యక్త మగు శివలింగముతో భాసిల్లు శ్రీ కాళహస్తి క్షేత్రంబున తపం బొనర్పు మని విధాతకు స్థలవైభవమును వివరించెను.

మరియు శ్రీకాళహస్తి స్థలపురాణములో నాల్గవ అధ్యాయమున ఈ దివ్య స్థలప్రశంస క్రింది రీతిని గావింపబడి యున్నది.

**''శ్లో॥ శ్రీమద్దక్షిణ కైలాసాభిఖ్యం స్థలవరోత్తమం ।**
**పునః ప్రోక్తాశేష ముక్తివిధానం కథితం పరం ॥**
**జ్ఞాన వైరాగ్యదం సాక్షాచ్ఛివ సాయుజ్య కారణం ।**
**తస్మాత్ సర్వోత్తమం స్థానం ఇదమేవ మునీశ్వరాః ॥**
**స్థలస్త్యైతస్య సదృశం న భూతం నభవిష్యతి ।**
**ధ్యానాచ్ఛ కీర్తనాదస్య శ్రవణా దీక్షణా త్సకృత్ ॥**
**స్పర్శనాత్పాపి నోప్యుక్త ఫలభాజో భవంతి హి ।**
**అస్య స్థలస్య సదృశం యే వదంతి స్థలాంతరం ॥**
**తే యాంతి నరకం ఘోర మహా రౌరవనామకం।**
**శ్రీమద్దక్షిణ కైలాస కీర్తనాదేవ మానవాః**
**ముచ్యన్తే ఘోర సంసారాద్దేశాంతర గతాః అపి**
**ఛండాలః పుల్కసోవాపి శృత్వా దేశాంతరే సకృత్ ॥**

**స్థలస్యైతస్య మాహాత్మ్యం సద్యో బంధాద్విముచ్యతే ।**
**శ్రీమద్దక్షిణ కైలాస శిఖరాణి సమాశ్రితాః ॥**
**యత్ర దేశే ప్రవర్తంతే సాధవో ద్విజసత్తమాః ।**
**తత్రత్య ప్రాణినాం ముక్తిః కిము తత్ర నివాసినాం ॥**
**స్థలం తద్బహుధోపాత్త కర్మనిర్మూలనక్షమం ।**
**తాపత్రయార్క సంతప్త వర్షశాలి ఘనోపమం ॥**
**యత్రాస్తే భగవాన్ శంభుః జగతాం కారణం విభుః ।**
**ఏశోర్వ్యశసనస్థానం పాపాఖ్యస్య మునీశ్వరాః ।**
**స్థలం యచ్ఛ్రుతయో ముఖ్యాః ప్రమాణేషు వదంతి హి ॥**
**తస్మాత్తత్రైవ గంతవ్యం మోక్షమక్షయమిచ్ఛతా ॥**

రోమశ మహర్షి భరద్వాజ మహర్షినిం గాంచి తెల్పిన శ్రీ కాళహస్తిక్షేత్ర ప్రశంసను సూతపౌరాణికుడు శౌనకాది మహర్షులకు యిట్లు వినిపించెను. శివక్షేత్రములలో శ్రీమద్దక్షిణ కైలాసమను పేరుగల శ్రీకాళహస్తి క్షేత్రము అత్యుత్తమంబై జ్ఞానవైరాగ్యములకు మూలకందంబై సాక్షాచ్ఛివసాయుజ్యమునకు నిధానమై భాసిల్లుచున్నది. ఈ స్థలమునకు సమాన మగు స్థలము లేదు. ఇకపై కలుగబోదు. పాపాత్ములు కూడ ధ్యాన, శ్రవణ, కీర్తన, దర్శనములచేత సంపూర్ణ ఫలమును పొందుచున్నారు. ఎవరీస్థలమునకు స్థలాంతరము సమానమని పలికెదరో వారు మహా రౌరవమను నరకమును పొందుచున్నారు. దేశాంతరస్థులగు మానవులు శ్రీమద్దక్షిణ కైలాసమును ఒక్కమారు స్మరించినచో వారు ఘోర సంసార బంధమునుండి విముక్తులగు చున్నారు. దేశాంతర గతుడగు చండాలుడుగాని, పుల్కసుడుగాని ఒకమారు ఈ క్షేత్రమహిమను వినినచో వాడు సంసారబంధవిముక్తుడై సద్గతి నొందును. శ్రీమద్దక్షిణ కైలాస శిఖరముల నాశ్రయించి యుండు సాధుసత్తములగు బ్రాహ్మణోత్తములు యేదేశమునందు నివసించు చున్నారో అచ్చటి వారందరు ముక్తి నొందుచున్నారు. ఇక నా క్షేత్రమందు నివసించు మహాత్ములకు ముక్తి కరతలామలక మగునని వేరుగా చెప్పవలెనా? బహుజన్మాంతర





కర్మ నిర్మూలన పటీయసి యగు ఈ క్షేత్రము ఆధ్యాత్మిక, ఆది దైవిక, ఆది భౌతిక, తాపత్రయార్క సంతప్తులగు మానవులకు వృష్టిప్రదమగు మేఘతుల్యమై భాసిల్లుచున్నది. పాప పశు సంహారక స్థానము శ్రీకాళహస్తి క్షేత్రమే యని శ్రుతులుద్ఘోషించుచున్నవి. కావున అక్షయమగు ముక్తిని గోరువారు శ్రీకాళహస్తి క్షేత్రమునకు పోవలయును నీ వచ్చటికి వెళ్ళుమని రోమశమహర్షి భరద్వాజ మహర్షికి తెల్పెనని సూతపౌరాణికుడు శౌనకాది మహర్షులకు విశదీకరించెను. ఈ క్షేత్రముయొక్క మహిమను కొనియాడుటకు పరమశివుని కొక్కనికే తప్ప మరెవ్వరికిని సాధ్యముగాదు.

**శ్లో॥ కృతే బ్రహ్మపురం నామ్నా స్థలం త్రేతాయుగే పునః ।**
**మునే విష్ణుపురాభిఖ్యం ద్వాపరే నారదాహ్వయం ॥**
**కలౌవర గుణాభిఖ్యం సర్వేషుచ యుగేషుచ ।**
**శ్రీకాళహస్తి నగరం విఖ్యాతం... ॥**

కృతయుగమున బ్రహ్మపురమనియు, త్రేతాయుగంబున విష్ణుపురమనియు, ద్వాపరయుగమున నారదపురమనియు, కలియుగమున వరగుణపురమనియు శ్రీకాళహస్తి క్షేత్రమునకు నామధేయము మారుచున్నది.

**''శ్లో॥ స్వర్ణవర్ణం కృతే త్రేతాయుగే రౌప్య సమప్రభం ।**
**ద్వాపరే లోహ సదృశం కలౌప్రస్థర సన్నిభం ॥''**

అని కృతాదిచతుర్యుగములయందు ఈ క్షేత్ర నామధేయము మారినట్లు శివలింగము యొక్క వర్ణములు కూడ భేదము చెందుచున్నవి. ఈ సదాశివలింగము కృతయుగమున హేమమయముగాను, త్రేతాయుగమున రజతమయముగాను, ద్వాపరయుగమున లోహమయముగాను, కలియుగమున ప్రస్థర ( శిలా ) రూపమున భక్తులకు దర్శనం బిచ్చి కృతార్థులను జేయుచున్నదని స్థలపురాణము చాటుచున్నది. ఇందు బ్రహ్మ విష్ణ్వింద్రాది బృందారకులు, వశిష్ఠాగస్త్యాది మునీంద్రులు, లూతవాతాశన హస్త్యాటవిక తిర్యగ్జంతువులు ఉమేశు నారాధించి కృతార్థులైరి. వీరులే గాక లెక్కకు మిక్కుటంబగు మహాత్ములెందరో కృతాది యుగముల యందు పరమేశ్వరుని సేవించి

దుస్తరంబగు నపవర్గమును బడసిరని స్థలపురాణము వాకొనుచున్నది.

**కృతయుగే:-**

**శ్లో॥ బ్రహ్మాగస్త్యః పార్వతీచ, నీలాహరహరోమునే ।**
**మయూర భీమ చంద్రార్క శక్రాశ్చైతే దశక్రమాత్ ॥**
**స్థలే తత్ర తపః కృత్వా ప్రసాదాత్ పరమేశితుః ।**
**కృతయుగే భవత్పుణ్య సంప్రాప్తాత్మ మనోరథాః ॥**

**త్రేతాయుగే:-**

**శ్లో॥ హరిబ్రహ్మాచ లక్ష్మీశ్చ స్కందోరామో మృకండుజః**
**కిరాతలూతకాళేభా శ్చక్రం చైకాదశక్రమాత్ ॥**
**ఏతే త్రేతాయుగే తత్ర తపశ్శుద్ధావస్థలో త్తమే ।**
**మునే శివప్రసాదేన సంప్రాప్తాత్మ మనోరథాః ॥**

**ద్వాపరయుగే :-**

**శ్లో॥ సుభగా విజయశ్చైవ జపాలాచ మునీశ్వర ।**
**మృత్యుంజయో నారదశ్చ పరాశర సుతాత్మజః ॥**
**సనత్కుమార శ్శక్తి పుత్ర త్రిదశానాం సహస్రకం ।**
**స వైతే ద్వాపరే తత్ర శివాత్సంప్రాప్త వాంఛితా ॥**

**కలియుగే :-**

**శ్లో॥ సారంగో వరగుణో రాజేంద్రో నీలకంఠకః ।**
**తత్ర చక్రధరః కన్యాయుగళం పద్మసేనకః ॥**
**ఏతే సప్తపురాః శంభు కృపయాప్రాప్త వాంఛితా ।**
**అన్యే చ బహువస్సంతి భక్తాః పావనమూర్తయః ॥**
**కృపయా తత్ర దేవస్య పరయా ప్రాప్త వాంఛితాః ।**
**కలౌయుగే మునిశ్రేష్ఠ తేషాం సంఖ్యా న విద్యతే ॥**

కృతయుగమున బ్రహ్మ, అగస్త్యుడు, పార్వతీదేవి, నీలా, హరహరుడు, మయూరుడు, భీముడు, చంద్రుడు, సూర్యుడు, ఇంద్రుడు, ఈ పదుగురు క్రమముగా శ్రీ కాళహస్తీశ్వరానుగ్రహముచే ఇష్టార్థసిద్ధిని బడసిరి.





త్రేతాయుగమున హరి బ్రహ్మ, లక్ష్మి, కుమారస్వామి, శ్రీరామచంద్రుడు, మార్కండేయుడు, కన్నప్ప, సాలీడు, కృష్ణసర్పము, ఏనుగు సుదర్శన చక్రము ఈ పదునొకండు గురు భక్తులు ఈశ్వరుని సేవించి ఇష్టార్థములను పొందిరి.

ద్వాపరయుగమున సుభగ, విజయుడు, జపాల, మృత్యుంజయుడు, నారదుడు, శుకుడు, సనత్కుమారుడు, పరాశరుడు, సహస్రదేవతలు, ఈ తొమ్మండుగురు శ్రీకాళహస్తీశ్వరానుగ్రహముచేత తమ మనోరథములను పరి పూర్తిగావించుకొనిరి.

కలియుగమునందు సారంగుడు, వరగుణుడు, రాజేంద్ర చోళుడు, నీలకంఠుడు, చక్రధరుడు, అమృత లతాకాంతిమతులు, పద్మసేనుడు అను ఈ ఏడ్గురు శ్రీకాళహస్తీశ్వర కృపకు పాత్రులైరి.

ఈ క్షేత్రముకు శివక్షేత్రములలో నత్యుత్తమంబనుటకు తార్కాణముగా ఈ కైలాస పర్వతమునందు సదాశివగూహ యనియు, యక్షగూహ యనియు నామాంతరములతో నొప్పు ''చిద్గుహ'' నొకటి విరాజిల్లుచున్నది. అందు చిచ్ఛక్తి సహితుడగు సదాశివుడు దురభిమానపూరితులగు సహస్ర దేవతలయొక్క శక్తి పరీక్షార్థమై నిలచి, ఒక తృణముచే వారి గర్వమును నిర్మూలించి, తదనుగ్రహార్థమై ప్రతి వత్సరము బ్రహ్మవిష్ణ్వింద్రాది దేవతాసంఘమునకు దర్శనం బొసంగుచున్నట్లు స్థలపురాణమందలి ఎనభై ఒకటవ ఆధ్యాత్మమందు, నిరూపింపబడి యున్నది. వేదమాత ఈ యర్థమును దశోపనిషత్తులలో రెండవది యగు ''కేనోపని షత్'' తృతీయఖండమున విస్తరింపజేసిన ఈ స్థలవైభవమును తెలియజేయుచున్నది.

మరియు డెబ్బదినాలుగవ అధ్యాయమునందు స్కంధుడు శివాజ్ఞాను సారముగా వృషేంద్ర వాహనత్యాది శివధర్మములను నద్యద్రి విపిన క్షేత్ర శివలింగముల మహోత్మ్యమును యథావిధిగా నారదునకు వినిపించి, ఓ నారదా। ఇందొక రహస్యముకలదు. దానిని వినిపించెదను. సావధాన

మనస్కుడవై యాకర్ణింపుము. భూమండలమునందుగల సర్వ క్షేత్రములలో శ్రీకాళహస్తి భాస్కర క్షేత్రమని యెఱుంగుము అని ఆరంభించి,

**శ్లో॥ చత్వారో హేతవో యత్ర స్థలేత్యంత శుభావహే ।**
**శివసంపూర్ణ సాన్నిధ్య క్షేత్రం తదితి విద్ధి తత్ ॥**
**పాదమాత్రం తు సాన్నిధ్యం తత్రయత్ర మహేశితుః ।**
**లింగం తుంగం మిశ్రుతం చ దృశ్యతే అకృత్రిమం మునే ॥**
**బ్రహ్మవిష్ణుశ్చ చక్రశ్చ యది తల్లింగపూజకాః ।**
**విద్ధి తత్రార్థ సాన్నిధ్యం స్థలే దేవస్య శూలినః ॥**
**మహాగిరి సముద్భూతా పుణ్యేనేకాపగాయుతా ।**
**శివవిష్ణు స్థలోదార తీరయుగ్మ విరాజితా ॥**
**ఉత్పత్తిస్థల మారభ్య చాసముద్రం మునీశ్వర ।**
**ఏకసంజ్ఞా సదా దృష్ట ప్రవాహోర్ణవగామినీః**
**పదేపదే పుణ్యతీర్థా నదీ తత్రాస్తి చేచ్ఛుభం ।**
**విద్ధి త్రిపాద సాన్నిధ్యం శివస్య పరమాత్మనః ॥**
**గిరిర్యత్ర మహేశస్య వర్తతే లోక విశ్రుతః ।**
**సమిష్టి దేహస్సకల దేవ ఋష్యాది వందితః ॥**
**అనేక పుణ్యతీర్థాఢ్యో నానాధాతు శిలాంచితః ।**
**నిత్యః కీర్తనవీక్షాద్యై పాపహా హృద్గుహోజ్వలః ॥**
**తత్ర సంపూర్ణ సాన్నిధ్యం విధ్యుమేశస్య భో! మునే ।**

ఓ నారదా! నాల్గు హేతువులతో నొప్పి అత్యంత శుభదాయకంబగు క్షేత్రమున శివుడు సంపూర్ణ సాన్నిధ్యమును చేయును. దానిని భాస్కర క్షేత్రమని పెద్దలు చెప్పుచున్నారు. ఆ హేతువులను నీకు వివరించెదను.

**1)** అత్యున్నతమై, ప్రసిద్ధమై, అకృత్రిమమైన శివలింగముతో నొప్పియున్న క్షేత్రమున శివుడు పాదయాత్ర సాన్నిధ్యము చేయును.

**2)** ముందు చెప్పిన లక్షణములు గల్గి హరిబ్రహ్మేంద్రాదులచే పూజింపబడిన శివలింగము గల క్షేత్రమున సదాశివుడు అర్థ సాన్నిధ్యము చేయును.





**3)** పుణ్యశైలోత్పన్నమై, పుణ్యనదులతో నొప్పి ఉభయ కూలములయందు శివకేశవ క్షేత్రములతో విరాజిల్లుచు, ఉత్పత్తి స్థలము మొదలుకొని సముద్ర పర్యంతము ఒక్కపేరుతోనొప్పి అవిచ్ఛిన్నమగు ప్రవాహముతో నొప్పారి, సముద్రగామినియై అచ్చటచ్చట పుణ్యతీర్థములతో పెంపెసలారు నదీమతల్లికయున్న క్షేత్రమున శివుడు త్రిపాద సాన్నిధ్యము చేయును.

**4)** లోకప్రసిద్ధమైన సమస్త దేవఋష్యాది వందితమై అనేక పుణ్యతీర్థములతో నొప్పి, నానావిధ గైరికాదిధాతు విచిత్రితమగు చిద్గుహచే ప్రకాశించుచు దర్శన స్మరణాదులచే పాపసంహారకమగు పర్వతము శివునకు సమిష్టి దేహము అచ్చట పరమేశ్వరుడు సంపూర్ణ సాన్నిధ్యము చేయును. అట్టి పర్వతముతో గూడి ముందు చెప్పబడిన లక్షణములతోనొప్పి సర్వలోక ప్రసిద్ధమగు నాక్షేత్రము ''భాస్కరక్షేత్రమ''ని యెఱుంగుమని పార్వతీనందనుడు నారదునకు క్షేత్రమహాత్మ్యమును విశదీకరించెను.

పూర్వ మొకానొకప్పుడు శుక సనత్కుమార పరాశర మునీంద్రులు ముప్పురు దుర్విజ్ఞేయమగు జీవాత్మ, పరమాత్మ భేదమును నిర్ణయింపలేనివారై, శైవ మాయా మోహితులై భేదవాదులై సంచరించుచుండిరి. ఆ సమయమున పరమేష్ఠి బ్రహ్మఋషి గణసమైతుడై శుకాది మునిత్రయమునకు గల్గిన జీవాత్మ పరమాత్మ భేదనివర్తనా పూర్వకమగు ఏకత్వజ్ఞాన సంపాదకమగు ఉపాయమును ఉపదేశింపదలచి కాశీక్షేత్రమున కరుదెంచెను. ఇట్లేగుదెంచిన పితామహుంగాంచి కాశీపుర మునీంద్రులందరూ ససంభ్రమముగా నెదుర్కొని, తత్పాదపద్మములకు నమస్కరించి, లోకహితార్థమై యమ్మునీంద్రులు యిట్లు ప్రశ్నించిరి. ఓ సర్వరక్షకా! తమకు నమస్కారము. మీ ఆగమనము మాకు శుభోదర్కముగా నున్నది. మీ పాద పద్మ సందర్శనముచే మేము ధన్యులమైతిమి. సంసార వారధి నుత్తరించితిమి. అందుచే మాకు ప్రాప్యమగు మరొండు పదార్థము కోరదగినది లేదు. లోకహితార్థమై భవన్ముఖాంబుజమునుండి భేదము వాస్తవమా? కల్పికతమా? ఈ విషయమును నిర్ణయించి ధన్యులం మమ్ము జేయుము.

''బ్రహ్మ వేత్తలగు యోగీంద్రులలో శుక సనత్కుమార పరాశరులు ముచ్చురు సుప్రసిద్ధులు. వీరు నిరంకుశముగా సభలయందు జీవాత్మ పరమాత్మలకు భేదము వాస్తవమనియు, తద్విషయమై నానావిధములగు యుక్తులను జూపుచూ, అభేద భోదకములగునైక్య శృతులకు స్వార్థమున తాత్పర్యములేదని చాటుచున్నారు. వారి వాక్యములను విని మేము సందేహ డోలికలలో నుఱ్ఱూత లూగుచున్నాము. మీరు లోకహితార్థమై వేదాంత సిద్ధాంత రహస్యమును మాకెరింగించి ధన్యులం జేయవే'' అని ప్రార్థించిరి. విధాత అమ్మునీంద్రులకు శుద్ధాద్వైత తత్త్వము నుపదేశింపగా వారు పరమేష్ఠి యాజ్ఞ నౌదలదాల్చి సంప్రాప్తాద్వైతసిద్ధిగలవారై వారివారి యాశ్రమములకు వెళ్ళిరి. అంత విధాత తన పుత్రులగు వ్యాసాదులను రావించి ద్వైత బుద్ధి నిర్మూలనదక్షమగు నుపాయము నుపదేశించెను. వారు తదుపదేశానుసారముగా దక్షిణ కైలాసమగు శ్రీకాళహస్తి క్షేత్రమున శివుని గూర్చి ఘోరతపం బొనర్చిరి. తత్తపంబునకు సంతసించి శంకరుడు దక్షిణామూర్తి రూపముతో వారికి ప్రత్యక్షమై, మోహనాశకమగు చిన్ముద్రాముద్రితుడై వైదిక పీఠమం దుపవిష్టుడాయెను. అజ్ఞానతిమిర భాస్కరంబగు చిన్ముద్రాదర్శనముచే శుకాదులు సంశయమును బాసి, విగతకల్మషులై, పునరావృత్తి రహితమగు బ్రహ్మానందమును పొందిరి.

గాన జ్ఞానప్రదంబై, సాయుజ్యదాయకంబగు యిమ్మహా క్షేత్రమును భక్తమహాజనులు సేవించి పునరావృత్తిరహితమగు ఆనందమునకు పాత్రులగుదురుగాక! ఇతి శివమ్.

ఆఖ





# కరుణించిన కాళహస్తీశ్వరుడు

## (శ్రీ శైలప్రభ మార్చి 1994)

**యలమర్తి అనూరాధ**

అవినేను సంట్‌థెరిస్సాస్ కాలేజీ హస్టలు, ఏలూరు లో బి.యస్సీ. హోమ్‌సైన్స్ డిగ్రీని చదవటం కోసం చేరిన రోజులు. 1978వ సంవత్సరం పగలంతా కాలేజిలో, కాలేజీ అవగానే అదే ఆవరణలో ఉన్న హాస్టల్‌కి వెళ్ళిపోవటం. అందరికీ అదిచాలా బోర్‌గా ఉండేది. కానీ నాకు మాత్రంకాలేజీ అవగానే నారూమ్‌కి వెళ్ళటం, చదువుకోవటం ఎంతో హాయిగా ఉండేది. అందులో కాలేజీ అంతా ప్రశాంతంగా ఉండి, ఎక్కడ కూర్చున్నా చల్లటి గాలి మనల్ని పలకిరిస్తూ ఉండేది. హాస్టల్‌లో ఉన్నవాళ్ళని బయటకు వచ్చిమాట్లాడి వెళ్ళవచ్చు. వార్డెక్ ఒకలిస్ట వెంయింట్‌న్ చేసేవారు పంపేవారు కాదు. ఒక్క ఆదివారాలు మాత్రం బయటవారు. పెరెంట్స్ తమ పిల్లలను ఎవరితో బయటకు పంపవచ్చు అని వ్రాసిచ్చిన ఫారమ్ అది. అందులో వాళ్ళు ఎవరయినా వస్తే ఆదివారం ప్రొద్దున వెళ్ళి, రాత్రికల్లా హాస్టల్‌కి వచ్చేయ్యాలి. ఒక్కరిని ఎట్టి పరిస్థితులలో కూడా బయటకు పంపరు. నాలుగురోజులు సెలవులు వచ్చినా ఎవరో ఒకరు వచ్చి తీసుకు వెళ్ళాలి. లేదంటే హాస్టల్‌లోనే గడిపెయ్యాలి. ఈరూల్సన్నీ నాకు మామూలుగా ఏమీ ఇబ్బంది కలిగించలేదు. పైగా వయసులో ఉన్న ఆడపిల్లలకు ఇలాంటివి ఉంటే చాలా మంచివనిపించేది. ఈరోజు మన ఆలోచనలు రేపు గతంలోకి వెళ్ళి పిచ్చిగా అనిపిస్తాయి. నా పరిస్థితి అలగా తరుమారయ్యింది.

తెల్లవారితే శివరాత్రి. నాకయితే శివుడి గుడికి వెళ్ళాలని ఇంది. ఉర్లో ఉన్న మామయ్యకు కబురు పంపితే వాళ్ళు అనుకోకుండా ఏదో ఊరు వెళ్ళారనికబురు అందించి ఇంకెవరూలేరునాకు. మరిబయటకు ఏలావెళ్ళటం? ఇంక రేపు నాకు ఈశ్వరుని దర్శించుకొనే భాగ్యం లేదని నాలో నేనే కుమిలిపోతుంటే నా స్నేహితురాలు చల్లని వార్త తెచ్చింది. దేముడు వరమివ్వకపోయినా, పూజారి వరమిచ్చినట్లు మా వార్డెన్ జార్జీనా రేపు సెలవు కదా। ఏదయినా సినిమాకి, గుడికి కాని తీసుకువెళ్తాను. మీరే సెల్కట్ చేసుకోండి. మెజారిటీ ఎటు ఉంటే అటువెళ్దాం అని కబురు పంపింది. అబ్బో నాకయితే ఒక్కనిముషం రేపు దైవదర్శనం తప్పకుండా అవుతుందని ఎగిరి గంతేసినంత పనిచేశాను. తీరా చూస్తే అది అంతా

నీటి బుడగలా నిముషంలో తుస్సుమంది. విద్యార్థినులలో భక్తి ఉన్నవాళ్ళెందరు? అందరూ హిందీ సినిమావైపే మొగ్గుచూపారు. సినిమాకే ఎక్కువ ఓట్లు పడ్డాయి. అప్పటిదాకా నాలో వెలుగుతున్న చిగురంత ఆశ ఠప్మని ఆరిపోయింది. ఇక ఎలా శివుణ్ణి చూడడం. నా మనసు మనసులో లేదు. నా ఆలోచనల వరవడి తెగలేదు కాని రాత్రి మాత్రం తెల్లవారిపోయింది. శుభ్రంగా స్నానంచేసాను. వాళ్ళందరితో సినిమాకు కూడా వెళ్ళాలనిపించలేదు. అందేకే వెళ్ళకుండా ఉండిపోయా. నా ఆలోచనలు నెమ్మదిగా నా చిన్నతనంలోకి జారిపోయాయి.

అవి మేము శ్రీకాళహస్తి వెళ్ళిన మొదటి రోజులు. నాన్నగారు శ్రీ L.S.K. మోహనరావుగారు అగ్రికల్చరల్ ఆఫీసులో పనిచేసేవారు. అందుకని మేము కాసాగార్డెన్స్‌లో ఉండేవాళ్ళం. నేను అప్పుడు అయిదవ తరగతి చదివేదాన్ని. అక్కడ వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉండేది. కాళహస్తి పట్టణానికి కాసాగార్డెన్స్‌కి రెండున్నరమైళ్ళు దూరం ఉండేది. సువర్ణముఖీనది సమీపాన వెలిసిన ఆస్వామిని దర్శించాలంటే మేము అ రెండున్నర మైళ్ళు నడిచి వెళ్ళేవాళ్లం. చిన్నప్పటినుంచీ అంతదూరమయినా. శ్రీ కాళాహస్తీశ్వర స్వామిని దర్శించటం అలవాటయిపోయింది. ఎవరో దేవుని మహిమను పరీక్షించటానికి శివలింగాన్ని తాకాడట తనబ్రొటన వ్రేలితో. అది అంతమేర రాయిగా మారిపోయిందట. శివలింగాన్ని పూజారులు కూడా తాకరు. అభిషేకం కూడా పైనుంచే పోస్తారు. చిన్నతనంలో విన్న ఆ సంఘటన నాకు ఒక ప్రక్క వింతగా, మరో ప్రక్కగాభక్తిగా అనిపించి ఆయన అంటే భక్తిని పెంచుకున్నాను. అప్పటినుంచీ శివరాత్రిరోజు ఏమీ తినకుండా ఆరెండున్నర మైళ్ళు నడిచివెళ్ళి, గంటసేపు క్యూలోనిలబడిస్వామిని, తరువాత అమ్మవారిని దర్శనం చేసుకొని మళ్ళీరెండున్నర మైళ్ళూనడిచివచ్చి అప్పుడు ఏమయినా తినేదాన్ని. అలా నా పదిహేనవ ఏట దాకా జరుగుతూనే ఉంది. తరువాత మానాన్నగారికి ఏలూరు ట్రాన్స్‌ఫర్ అయింది. అప్పుడు నన్ను సెంట్ థెరిస్సాలో జేర్పించారు. ఒక సంవత్సరం గడిచింది. నాన్నగారికి తాడేపల్లిగూడెం ట్రాన్స్‌ఫర్ అయింది. ఇక తప్పని పరిస్థితులలో నన్ను హాస్టల్‌లో చేర్పించి, ఫ్యామిలీని గూడానికి షిఫ్ట్‌చేసారు. ఎప్పుడూ బయటకు పంపించరని తెలిసినా నేను ఏనాడు బాధపడలేదు. కాని ఈరోజు...ఈరోజు దేవుణ్ణి, నాకిష్టమయిన దేవుణ్ణి చూసుకోవడానికి కుదరటం లేదని వెక్కి వెక్కి ఏడ్చాను.





మధ్నాహ్నం లంచ్ బెల్లు కొట్టటంతో ఈ లోకంలోకి వచ్చి పడ్డాను. నాకు మీల్స్ చెయ్యాలనిపించలేదు. వెళ్ళలేదు. సాయంత్రం వరకూ ఎడతెగని ఆలోచనలు. ఎలాగియినా సరే బయటకు వెళ్ళి శివుని దర్శించుకోవాలన్న నా ప్రయత్నాలు ఏమీ ఫలించలేదు. నిరాశ, నిస్పృహ నన్నావరిస్తూ ఉండగానే రాత్రి మీల్స్ బెల్‌కొట్టారు. అప్పటికి కూడా నాకు భోజనం చెయ్యాలనిపించలేదు. అలాగ్రౌండ్‌లోనే అరగంటకూర్చున్నా. భోళాశంకరుడని పేరే. ప్రొద్దున నుంచీ నేనింత ఆర్తిగా ఆయనకోసం ఎదురు చూస్తుంటే నాకు తను కనిపించలేదు. పోనీ నన్నయినా తన దగ్గరకు రప్పించుకోలేదని ఒకింత దేవుడి మీద కోపం కూడా వచ్చింది.

అప్పుడు నాకనిపించింది చర్చికయినా వెళదామని. వెంటనే వెళ్ళాను. అందరూ భగవంతుని దగ్గరకు వెళ్ళి కళ్ళు మూసుకుంటారు. నాకెంతసేపయినా అలాగే అయన్నే చూడాలనిపిస్తూ ఉంటుంది. ఇంకా సేపటిలో నిద్రపోతాం. **"శివరాత్రిరోజు శివుని చూడని జన్మ ఎందుకు?"** అనే విరక్తితోనే శిలువ వైపు నా దృష్టిసారించాను. విచిత్రం శిలువస్థానంలో శిలువ లేదు. శ్రీకాళహస్తీశ్వరస్వామి శివలింగం సర్వాలంకారసంభూతుడై ఏలూరు వచ్చేసాడు. ఇక నా ఆనందానికి అంతు లేదు "**శివాశివా నా హృదయం తపిస్తోంది**". కాని నా నోట్లోంచి మాటరావంలేదు. భక్తిగా చేతులు జోడించాను. అప్పుడనిపించింది శివుడిది జాలిగుండె అని, భక్తులు తలచుకుంచే చాలు తన అభయహస్తాన్ని జాపి ఆదరిస్తాడని పెద్దలు చెప్పేవాటిలో ఎంత నిజం ఉంది. అయిదు నిముషాలు తరువాత మళ్ళీ ఏసుక్రీస్తు, శిలువ మామూలుగానే కనిపించింది.

కాని ఆ అనుభూతి మాత్రం జీవితాంతం నన్ను విడనాడక ఆనందపరుస్తూనే అంటుంది. "**మరి అందరికీ లభ్యమయ్యే వరం కాదు కదా ఇది**". ఎక్కడి శ్రీకాశహస్తీశ్వరస్వామి? ఎక్కడ క్రీస్తు। ఎక్క చిత్తూరుజిల్లా? ఎక్కడ పశ్చిమగోదావరి జిల్లా? అనంతమయిన భక్తి మనకు ఉంటే దేవుడు కూడ తన స్నేహ హస్తాన్ని ఎంతదూరం అయినా చాపి, అనుగ్రహించగలడని అలనాటి నా అనుభవం నాకు నేర్పిన పాఠం.

# శ్రీవిఘ్నేశ్వరాష్టోత్తరము

గజాననం చంద్రసమానవర్ణం
స్వదన్తపాశాంకుశ లడ్డుకానీ
హస్తైర్దధానం కమలాసనస్థం
విఘ్నేశ్వరం నేమి సదాప్రసన్నమ్

ఓం వినాయకాయ నమః
ఓం విఘ్న రాజాయ నమః
ఓం గౌరీ పుత్రాయ నమః
ఓం గణేశ్వరాయ నమః
ఓం స్కందాగ్రజాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం పూతాయ నమః
ఓం దక్షాయ నమః
ఓం అధ్యక్షాయ నమః
ఓం ద్విజ ప్రియాయ నమః 10
ఓం అగ్ని గర్భచ్ఛిదే నమః
ఓం ఇంద్ర శ్రీప్రదాయ నమః
ఓం వాణీప్రదాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం సర్వ సిద్ధి ప్రదాయ నమః
ఓం శర్వ తనయాయ నమః
ఓం శర్వరీ ప్రియాయ నమః
ఓం సర్వాత్మకాయ నమః
ఓం సృష్టి కర్త్రే నమః
ఓం దేవాయ నమః 20
ఓం అనేకార్చితాయ నమః
ఓం శివాయ నమః
ఓం శుద్ధాయ నమః
ఓం బుద్ధి ప్రియాయ నమః
ఓం శాంతాయ నమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం గజాననాయ నమః
ఓం మునిస్తుత్యాయ నమః
ఓం ముని విఘ్న వినాశకాయ నమః
ఓం ఏకదంతాయ నమః 30
ఓం చతుర్బాహవే నమః
ఓం చతురాయ నమః
ఓం శక్తి సంయుతాయ నమః
ఓం లంబోదరాయ నమః
ఓం శూర్పకర్ణాయ నమః
ఓం హరయే నమః
ఓం కాలాయ నమః
ఓం గ్రహపతయే నమః
ఓం కామినే నమః
ఓం సోమ సూర్యాగ్నిలోచనాయ నమః
ఓం పాశాంకుశధరాయ నమః
ఓం చండాయ నమః
ఓం గుణాతీతాయ నమః
ఓం నిరంజనాయ నమః
ఓం అకల్మషాయనమః
ఓం స్వయం సిద్ధాయ నమః 46





ఓం సిద్ధార్చిత పదాంబుజాయ నమః
ఓం బీజాపూర ఫలాసక్తాయ నమః
ఓం వరదాయ నమః 50
ఓం గదినే నమః
ఓం చక్రిణే నమః
ఓం ఇక్షుచాపధృతే నమః
ఓం శ్రీదాయ నమః
ఓం అజాయ నమః
ఓం ఉత్పలకరాయ నమః 60
ఓం శ్రీపతయే నమః
ఓం స్తుతిహర్షితాయ నమః
ఓం కులాద్రి భేత్త్రే నమః
ఓం జటిలాయ నమః
ఓం కలికల్మష నాశనాయ నమః
ఓం చంద్రచూడామణయే నమః
ఓం కాంతాయ నమః
ఓం పాపహారిణే నమః
ఓం సమాహితాయ నమః
ఓం ఆశ్రితాయ నమః 70
ఓం శ్రీకరాయ నమః
ఓం సౌమ్యాయ నమః
ఓం భక్త వాంఛితదాయకాయ నమః
ఓం శాంతాయ నమః
ఓం కైవల్యసుఖదాయ నమః
ఓం సచ్చిదానంద విగ్రహాయ నమః
ఓం జ్ఞానినే నమః
ఓం దయాయుతాయ నమః
ఓం దాంతాయ నమః
ఓం బ్రహ్మద్వేష వివర్జితాయ నమః80
ఓం ప్రమత్తదైత్య భంజనాయ నమః
ఓం శ్రీకంఠాయ నమః
ఓం విబుధేశ్వరాయ నమః
ఓం రమార్చితాయ నమః
ఓం విధయే నమః
ఓం నాగయజ్ఞోపవీతినే నమః
ఓం స్థూలకంఠాయ నమః
ఓం స్వయం కర్త్రే నమః
ఓం సామఘోష ప్రియాయ నమః
ఓం పరస్మై నమః 90
ఓం స్థూల తుండాయ నమః
ఓం అగ్రణ్యే నమః
ఓం ధీరాయ నమః
ఓం వాగీశాయ నమః
ఓం సిద్ధిదాయకాయ నమః
ఓం దూర్వా బిల్వ ప్రియాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం అద్భుత మూర్తిమతే నమః
ఓం శైలేంద్ర తనుజోత్సంగఖేలనోత్సుక మానసాయ నమః
ఓం స్వలావణ్య సుధాసార జిత మన్మథ విగ్రహాయ నమః 100
ఓం సమస్త జగదాధారాయ నమః
ఓం మాయినే నమః
ఓం మూషక వాహనాయ నమః
ఓం హృష్టాయ నమః
ఓం తుష్టాయ నమః
ఓం ప్రసన్నాత్మనే నమః
ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమః
ఓం శ్రీవిఘ్నేశ్వరాయ నమః 108

# శ్రీ సుబ్రహ్మణ్యాష్టోత్తర శత నామావళి

షడ్వక్త్రం శిఖివాహనం త్రినయనం చిత్రాంబరాలంకృతం
శక్తిం వజ్రమశిం త్రిశూలమభయం ఖేటంధనుచ్చక్రకం
పాశంకుక్కుట మంకుశంచ వరదందోర్భిదదానం సదా
ధ్యాయేదీప్సిత సిద్ధిదం శివసుతం స్కంధం సూరారాధితం

ఓంమహేశాత్మజాయ నమః
” సర్వదేవ స్వామినే నమః
” ఉమా సుతాయ నమః
” సర్వాగమాంత సంవేద్యాయ నమః
” సకలామరపూజితాయ నమః
” గుహాయ నమః
” సర్వ గుహా వాసాయ నమః
” గోపతిస్తుతిమోదితాయ నమః
” అగ్నిభువే నమః
” గాంగేయాయ నమః 10
” శరజన్మనే నమః
” షడాననాయ నమః
” కార్తికేయాయ నమః
” బాహులేయాయ నమః
” విశాఖాయ నమః
” శిఖివాహనాయ నమః
” తారకారయే నమః
” మహా సేనాయ నమః
” మహా వీర్యాయ నమః
” మహా బలాయ నమః 20
” సుకుమారాయ నమః
” గణం వృతాయ నమః
” సేనాన్యే నమః
” కుక్కుట ధ్వజాయ నమః
” సుబ్రహ్మణ్యాయ నమః
” పరబ్రహ్మణే నమః
” బ్రహ్మణోధిపతయే నమః
” ప్రభవే నమః
” బ్రహ్మ విష్ణోర్దర్పహరాయ నమః
” ప్రణవార్థ ప్రకాశకాయ నమః 30
” షాణ్మాతురాయ నమః
” శక్తి ధరాయ నమః
” శరణ్యాయ నమః
” భక్తవత్సలాయ నమః
” సకలామర గర్వఘ్నాయ నమః
” వాక్పతి స్తుతి వైభవాయ నమః
” బాల రూపాయ నమః
” విశ్వరూపాయ నమః
” స్కందాయ నమః
” క్రౌంచ విభేదనాయ నమః 40





” లోమాగ్రదర్శితానంత కోటి
బ్రహ్మాండ శీకరాయ నమః
” సనత్కుమారాది గురవే నమః
” సర్వ శైలేంద్ర పూజితాయ నమః
” సర్వ దేవ సురాచార్యాయ నమః
” సర్వదేవ సురార్చితాయ నమః
” సర్వాయుధోద్యత్క రాయ నమః
” ద్విషడ్భుజాయ నమః
” ద్విషణ్ణేత్రాయ నమః
” దివ్యరత్న సుకుండలాయ నమః
” నవరత్న కిరీటాయ నమః
” మందస్మిత ముఖాంబుజాయ నమః
” రత్నాంగుళీయాది కటక
మహాగ్రైవేయ భూషణాయ నమః
” రత్నభ్రాజిద్ధేమ సూత్రాయ నమః 60
” రత్న మౌంజిలసత్కటయే నమః
” అనేక రత్న మాణిక్య దివ్యాభరణ
భూషితాయ నమః
” దివ్య వస్త్ర పరీధానాయ నమః
” దివ్య చందన లేపితాయ నమః
” భస్మోద్ధూళిత సర్వాంగాయ నమః
” త్రిపుండ్రాంకిత మస్తకాయ నమః
” రత్నాంతరిత రుద్రాక్షమాలాలలిత
కంధరాయ నమః
” నీలోత్పల సుమప్రీతాయ నమః
ఓం భగవతే నమః
” పుష్కర స్రజాయ నమః
” మహా వరాహ సంహర్త్రే నమః
” సింహ్మా వక్త్రా సురాంతకాయ నమః
” శూర పద్మాసుర హరాయ నమః
” సంప్రాతానంతసైన్య పాయ నమః
” సర్వైశ్వర్య సుసంపూర్ణాయ నమః
” లీలానం తాండకంతుకాయ నమః
” విష్ణు బ్రహ్మాది వరదాయ నమః
” విష్ణు బ్రహ్మాది పాలకాయ నమః
” రఘురామ మహామోహ
భంజనాయ నమః
” రామపూజితాయ నమః
” కృష్ణ దర్పహరాయ నమః 80
” కృష్ణ పూజితాయ నమః
” పాపనాశనాయ నమః
” అనంత వేద వేదాంత
ప్రస్తుతాయ నమః
” అమిత విక్రమాయ నమః
” అనేక కోటి కందర్ప లావణ్యాధిక
సుందరాయ నమః
” అనేక కోటి మార్తాండ మండలాధిక
సుప్రభాయ నమః
” షోడశాబ్ద సుసంపూర్ణాయ నమః
” నిత్య సౌభాగ్య సంయుతాయ నమః
” నిత్య కళ్యాణ సంపూర్ణాయ నమః
” ద్వాత్రిం శల్లక్షణా న్వితాయ నమః
” శ్రీమతే నమః
” శివధ్యాన రతాయ నమః

" శివ సద్భావ భావితాయ నమః
" శివ సంకీర్తనరతాయ నమః
" శివస్తుత్యైక తత్పరాయ నమః
" శివాతి వాద మూర్ధన్యాయ నమః
" శైవాచార్యాయ నమః
" శివార్చకాయ నమః
" సర్వజ్ఞాయ నమః
" సర్వలోకేశాయ నమః
" సర్వ వ్యాపినే నమః
" సతాంగతయే నమః
" సర్వాతీతాయ నమః
" సర్వసాక్షిణే నమః
" సచ్చిదానంద విగ్రహాయ నమః
" సర్వేశ్వర ప్రియసుతాయ నమః
" ఆదిశైవార్చన ప్రియాయ నమః 100
" కవయే నమః
" పాశుపత ప్రియాయ నమః
" వీర బాహ్వాది కౌమార బృంద నిషేవితాయ నమః
" దేవసేనామృత వల్లి స్వపార్శ్వద్వయ శోభితాయ నమః
" నరవీరాగ్రజాయ నమః
" ఏకవీరాయ నమః
" వీరేశ్వర ప్రియాయ నమః
" అగస్త్య ముని సంస్తుత్యాయ నమః
" అధ్వాతీతాయ నమః
" పరాత్పరాయ నమః
ఓం శ్రీ సుబ్రహ్మణ్య స్వామినే నమః

ఆఖ



# భక్తకణ్ణప్ప అష్టోత్తరము

**వ్యాధః । సాంజలిబద్ధః । మావేధను**
**ర్బాణే । వక్ర శిఖః । పదోః పాదుకే ॥**

నీలం నాథ నిషాద రాజతనయం శంభు ప్రియం శాంభవం ।
శైవారాధన తత్పరం కుసుమధృక్ శీర్షం తనుర్భూషణమ్ ।
పాణీసంయుతతూణీ మాయూధ ధరం వ్యాఘ్రాజినాలంకృతం ।
వందే స్వర్ణముఖీతటే గిరివరే శ్రీకాళహస్తీశ్వరే ॥
ప్రసన్న కాళహసీశ పాదపద్మమధు వ్రతః
శ్రీమత్కణ్ణా భిల్లేంద్ర శ్రేయసే భూయసే భూయసే స్తుమే॥

**భక్త కణ్ణప్పషోడశనామావళిః** ॥ 1 ॥

ఓం శివభక్తాగ్రణ్యే నమః
శాంతాయ నమః
శివపూజాపరాయ నమః
శుచయే నమః
శివాచార పరాయ నమః
శూరాయ నమః
శరచాప ధరాయ నమః
బలినే నమః
దీర్ఘ నేత్రాయ నమః
దీర్ఘ బాహవే నమః 10
విక్రమిణే నమః
విజితేంద్రియాయ నమః
భస్మరుద్రాక్షరుచిరాయ నమః
శంకరార్పితలోచనాయ నమః
ప్రసన్నకాళహస్తీశపాదపద్మమధువ్రతాయ నమః
శ్రీమత్కణ్ణాఖ్యభిల్లేంద్రాయ నమః 16
ఇతి భక్త కణ్ణప్ప షోడశనామావళిః సంపూర్ణాః ॥

# భక్త కణ్ణప్ప అష్టోత్తర శతనామావళిః

ఓం శ్రీమద్దక్షిణ కైలాస నివాసోల్లాసమానసాయ నమః
శివనిర్మాల్యమాంసైక కణభక్షణభాగ్యభువే నమః
పరిత్యక్త ప్రాగ్భవేయ హేయ కుక్కుట విగ్రహాయ నమః
శివనిర్మాల్య మహాత్మ్య ప్రాప్త పూర్వభవస్మృతయే నమః
తిణ్ణాఖ్యబిల్లభూపాల పుణ్య పుంజ ఫలాయితాయ నమః
కణిశాభిఖ్యశంరీగర్భ సింధు సుధాకరాయ నమః
శార్దూల నఖ సంభిన్న గుంజాగ్ర వేయ కాంచితాయ నమః
విలాస రభసాకృష్టమత్తకేసరికేసరాయ నమః
మదశుండాల శుండాగ్ర క్రీడాకర్షణ కౌతుకినే నమః
కిరాతసేవక వ్రాతపరివేష్టిత పార్శ్వభువే నమః 10

మధుచ్ఛాయ మహాకాయసారమేయ సమావృతాయ నమః
జాతమాత్ర సముద్భూత శివభక్తి మహా రసాయ నమః
సువర్ణముఖరీ తోయ నిత్యస్నానమహావ్రతాయ నమః
భస్మత్రిపుండ్ర విలసద్దేహ పంచదశ స్థలాయ నమః
రుద్రాక్షమాలికాజాల విలసత్కరకంధరాయ నమః
చరణత్రాణసంసక్త చరణ ద్వంద్వశోభితాయ నమః
కాలాంబుదసముచ్ఛాయకాయ కాంతిసముజ్వలాయ నమః
సర్వభూత భయోత్పాదిశర చాపల సత్కరాయ నమః
నిశితాశుగ సంపూర్ణ నిషంగాసంగభీషణాయ నమః
బాహుదండ ద్వయాభీతాయ నమః
బకపత్రావతంసకాయ నమః
కైలాస గిరి కాంతార నిర్విశంక విహార కృతే నమః
శివభక్తి సుధాస్వాద నిత్య సంతృప్త మానసాయ నమః
శివపూజైక నిరతాయ నమః
శివధ్యాన పరాయణాయ నమః





మృగయాసక్త హృదయాయ నమః
మృగయూథ భయంకరాయ నమః
గోధాచర్మాంగుళిత్రాణగాబద్ధకరాంగుళయే నమః
సింహ సింహాసనాయ నమః
శూరాయ నమః ॥ 30 ॥

సింహసింహాసనోత్సుకాయ నమః
కవాట విపులోరస్కాయ నమః
కటిబద్ధ కృపాణకాయ నమః
చండాతకపినద్ధోరవే నమః
కక్ష్యాంచిత కటస్థలాయ నమః
ఉన్నద్ధ కైశిక గ్రంథయే నమః
ఉద్ధృతశ్మశ్రుమండలాయ నమః
అనాభినిపతత్కూర్చాయ నమః
దీర్ఘభ్రూయుగభూషితాయ నమః
మయూర పింఛావతంసాయ నమః
తాపింఛకుసుమచ్ఛవయే నమః
కనత్పీతాంబర ధరాయ నమః
కస్తూరి తిలకాంచితాయ నమః
వనమాలాలసత్కంఠాయ నమః
వనమాలి సమాకృతయే
విశాల పాలఫలకాయ నమః
విససత్తుంగనాశికాయ నమః
కర్ణాంత దీర్ఘనయనాయ నమః
కర్ణ భూషణ భూషితాయ నమః
మౌర్వీకిణాంకదోర్దండాయ నమః
మౌక్తిక స్రగ్విభూషితాయ నమః
మత్తమాతంగ గమనాయ నమః
మహోత్తాళ సమున్నతాయ నమః

మేఘ గంభీర వచనాయ నమః
మనస్వినే నమః
మానభూషణాయ నమః
నిర్వైరాయ నమః
నిరహంకారాయ నమః
నివృత్త విషయ స్పృహాయ నమః
విక్రమైక నిధయే నమః
వీరాయ నమః
వివేకినే నమః
వినయోజ్వలాయ నమః
దాక్షిణ్య సేవధయే నమః
దక్షాయ నమః
సర్వభూతదయాపరాయ నమః
సత్య సంధాయ నమః
శుభాచారాయ నమః
వదన్యాయ నమః
వృద్ధ సేవకాయ నమః
మహా సేవకాయ నమః
మహా సత్వాయ నమః
మహాశ్చర్య పరాక్రమాయ నమః
జితేంద్రియాయ నమః
జిత క్రోధాయ నమః

ఓం జితకాశినే నమః
జటాధరాయ నమః
జంఘాలాయ నమః
జానుపర్యంతలంబమాన మహాభుజాయ నమః
అతీతానాగతజ్ఞానినే నమః
భిల్లరాజ్యధురంధరాయ నమః
శివభక్త కులశ్రేష్ఠాయ నమః
శివాచార పరాయణాయ నమః





బహుపుష్పగణోన్మిశ్ర బిల్వ పత్రార్చనోద్యతాయ నమః
ముఖముధ్యాహృతజలాభిషిక్త శివలింగకాయ నమః
ఆస్వాదశోధితస్వాదుమాంస క్లిప్తనివేదనాయ నమః
లక్ష సంఖ్యలసద్రత్న కృత శంకరపూజనాయ నమః
అష్టలక్షమితస్వర్ణ పుష్పపూజాపరాయణాయ నమః
కృష్ణగోఘృతసందీప్త దీపలక్షార్చణోత్సుకాయ నమః
శంకరార్పిత కర్పూర దీపాంతరోత్కరాయ నమః ॥
షాష్టాంగాలింగిత మహీతల ప్రణత శంకరాయ నమః
భక్త్యుద్రేక సముద్భూత పులకాంచితవిగ్రహాయ నమః
శివాలయస్తపాషాణభ్రంశ నిర్భయమాన సాయనమః
శివలింగశిరోదేశ వితానీకృత విగ్రహాయ నమః
శివభక్త్యుదితాశ్చర్య మహర్షికుల సంశ్రితాయ నమః
శివాక్షిస్థాననిక్షిప్తస్వకీయై క విలోచనాయ నమః
శివహస్తనిరుద్ధాన్యలోచనోత్పాటనోద్యమాయ నమః
స్వభక్తిరస సంప్రీత శివాలింగిత విగ్రహాయ నమః
శివానుగ్రహ సంప్రాప్త శివసారూప్యభాసురాయ నమః
శివాజ్ఞాధిష్ఠిత శ్రమత్కైలాసాచల మస్తకాయ నమః ॥ 100 ॥
నిజసేవా పరానేకశ్రేయస్సంపాదనోద్యతాయ నమః
భక్తి ముక్తి ఫల ప్రేప్సుపూజనీయ పదాంబుజాయ నమః
శ్రీమద్జ్ఞానాంబికాపాద పరిచర్యాశ్రయాయ నమః
ప్రసన్న కాళహస్తీశ ప్రసాద పరమాశ్రయాయ నమః
శ్రీ కాళహస్తి నగరీ ప్రభుకల్యాణకారకాయ నమః
అఖండ సచ్చిదానంద పదారూఢాయ నమః
నిరంజనాయ నమః
శ్రీమత్కణ్ణాఖ్యభిల్లేంద్రాయ నమః ॥ 108 ॥

ఇతి అష్టోత్తర శతనామావళి సమాప్తాః ॥

# శ్రీకాళహస్తీశ్వర శతనామావళిః

**భరద్వాజః**

మార్కండేయ ప్రదత్తాసా కీదృశీనామ మాలికా ॥
స్థలేకుత్ర మహాపుణ్యే ప్రదేశే కుత్రవాగురో ॥ 1 ॥

లింగ ప్రతిష్ఠామకరో త్స్వన్నామ్నానృపసత్తమః ।
కథం ప్రసన్నోభగవాంస్త స్మై కతివరాన్దదౌ ॥ 2 ॥

విముక్తోరైక్వశాపేన రాజ్యంకథ మవాప్తవాన్ ।
ప్రారబ్ధాంతే కథం శైవం సాయుజ్యమగమన్నృపః ॥ 3 ॥

ఏతత్సర్వంసువిస్తార్య బ్రూహిమహ్యం కృపావశాత్ ।

**రోమశః**

మార్కండేయ పదేనత్వా రాజామృత్యుంజయాహ్వయః ॥ 4 ॥
వినయేనసమావిష్టః ప్రోవాచవచనం మృదు ।
సర్వజ్ఞ మునిశార్దూల శరణాగతవత్సల ॥ 5 ॥

యమేనలోక రక్షార్థం యాదత్తాభవతేపురా ।
శుభా శ్రీకాళహస్తీశ ప్రీతిదానామ మాలికా ॥ 6 ॥

మహ్యం ప్రయచ్ఛతామద్య యయాహం శోక సంకటాత్ ।
ముక్తోభవేయం సకలా ద్భవత్పాదావలోకనాత్ ॥ 7 ॥

ఇతి సంప్రార్థితసైన యమధ్వజ సుతేన సః ।
హర్షేణ మహతాయుక్తో నిజగాదమృకండుజః ॥ 8 ॥

శ్రద్ధయా పరయా భక్త్యా శృణుతన్నామమాలికాం ।
గోపనీయా విశేషణ యా సర్వాపద్విమోచనీ ॥ 9 ॥

**నామావళి ప్రారంభః**

శివోమహేశ్వర సర్వో రుద్రోవిష్ణుః పితామహః ।
సర్వభృద్దివ్య కైలాస శిఖరేంద్ర నివాసభూః ॥ 10 ॥





అఖండ బిల్వచ్ఛదన ప్రియోలూతార్తిమోచకః ।
సంసార వైద్యస్సర్వజ్ఞః పరమాత్మా పరాత్పరః ॥ 11 ॥

కాళేభాజ జ వధ్వంసీ సితాభ్ర సలిలాప్లుతః
తేజోనిధి ర్జగద్యోని ర్దివ్య మంగళ విగ్రహః ॥ 12 ॥

అనేక కోటి బ్రంహ్మాండ పిండీకరణ పండితః ।
పంచ బ్రహ్మతను స్సర్వ మంగళా లంకృతాకృతః ॥ 13 ॥

అనాదినిధన శ్శంభు స్సచ్చిదానంద రూపధృత్ ।
హిరణ్య గర్భజనకో జ్ఞానసూనాంబికాపతిః ॥ 14 ॥

మయూరార్తి ప్రహర్తాచ రామమోహనిబర్హణః ।
వేదాంత వేద్యః కాలాత్మా విచిత్రబహుశక్తి మాన్ ॥ 15 ॥

స్థిరధన్వా పశుపతి స్సర్వ తత్వ ప్రబోధకః ।
శబరాభయదో గౌర శ్శబరేక్షణ భూషితః ॥ 16 ॥

సువర్ణ ముఖరీతీర వాసీ విజయ ముక్తిదః ।
అగస్త్యయరమేశాది సురోపాస్యత్వదాయకః ॥ 17 ॥

వైదికాగమ పీఠస్థో మణిజాలార్చన ప్రియః ।
మణికర్ణో హరిబ్రహ్మ దృష్ట పాదశిరాస్స్వభూః ॥ 18 ॥

మృడః పంచాక్షరాకారో దుర్గా హేమ రుచిప్రదః ।
అనంతకల్యాణ గుణో నీలా కైవల్య కారణః ॥ 19 ॥

లింగోద్భవో విద్యారాశి ర్విద్యాపతిరనామయః ।
పంచాక్షరాభిధేయశ్చ సుభగాశోక భంజనః ॥ 20 ॥

చంద్రక్షయ ప్రహర్తార్క మహాపాపాబ్ధి శోషకః ।
ఆనంద తాండవకర స్సకలామర నాయకః ॥ 21 ॥

భర్గో దుర్గా సమారాధ్య శ్శక్ర ప్రస్తుత వైభవః ।
నేతా హర హరోద్ధర్తా శక్ర కిల్బిష మార్జకః ॥ 22 ॥

స్కంద సర్వజ్ఞతా హేతుః పంచధాభిన్న మస్తకః ।
లక్ష్మీ వినుత వామాంఘ్రి ర్జపాలాభక్తి గోచరః ॥ 23 ॥

మూకమృత్యుం జయార్తిఘ్నో వృద్ధ బ్రాహ్మణ వేషధృత్ ।
మాయా శివద్విజాకారో నారదామోదదాయకః ॥ 24 ॥

మార్కండేయ హృదంతస్థ మహాసంశయ భేదనః ।
సనత్కుమారక శుక పరాశర సుపూజితః ॥ 25 ॥

విజ్ఞాత దేవలోకోరు శక్తిర్యక్షవపుర్ధరః ।
సహస్ర దేవ సంవంద్యో నీలకంఠ మలాపనుత్ ॥ 26 ॥

పద్మసేనక రాజేంద్ర కన్యాయుగళ సేవితః ।
తుంగోరక్షిత సారంగో భృతచక్రధరోవిభుః ॥ 27 ॥

ధర్మాసనోవరగుణో భీప్సితార్థ ప్రదాయకః ।
నిత్యోబ్రహ్మ పురావాసీ దేవర్షి నగరాసికః ॥ 28 ॥

శ్రీవిష్ణు నగరా వాసీ శ్రీమత్పాండ్య పురస్థితః ।
భీమార్చితః పితా భర్తా భరద్వాజ ప్రపూజితః ॥ 29 ॥

ప్రసన్న కాళహస్తీశః ప్రభాద్యోతితదిఙ్ముఖః ।
కుమార కాళహస్తీశో గోవింద నయనార్చితః ॥ 30 ॥

## ఫలశ్రుతి

ఇమాం శ్రీకాళహస్తీశ శతనామాబ్జమాలికాం ।
పఠత్వం సతతం భూప సర్వాపద్వినివృత్తయే । 31 ॥

యోవాకోవాస్తు పురుష శ్శ్రద్ధయా శ్రద్ధయాపివా ।
ప్రాతః కాలేజపేన్నిత్యం నిశాదుష్కృత శాంతయే ॥ 32 ॥

సాయం కాలేజపే దేతే మహః పాపాపనుత్తయే ।
యస్యకంఠే మాలికేయం సదాభాతి మహాత్మనః ॥ 33 ॥





చరమంతద్వపుస్తస్య నాత్ర కార్యా విచారణా ।
స్నాన కాలే హోమకాలే జపకాలే విశేషతః ॥ 34 ॥

శ్రాద్ధ కాలే దేవపూజా సమయే శాంతి కర్మణి ।
తత్తత్కర్మా సంఖ్య ఫలా వాప్తయే చ సకృత్స కృత్ ॥ 35 ॥

శ్రద్ధయే మాం పఠేద్భక్త్యా శాంకరీం నామ మాలికాం ।
దుస్స్వప్నే దుర్నిమిత్తే చ దురాలాపే చ దుర్గతౌ ॥ 36 ॥

దౌర్మనస్యే గజ వ్యాఘ్ర చోర యుద్ధాది సంకటే ।
దుర్భిక్ష వ్యసనే ఘోరే ప్రజపే న్నామ మాలికాం ॥ 37 ॥

శ్రద్ధయా పరయా భక్త్యా ప్రదోషే శివ సన్నిధౌ ।
ప్రజపేచ్ఛం కరప్రీత్యై తామ శేషాఘనాశినీం ॥ 38 ॥

తయాసదా శివం లింగే చార్చయేద్బిల్వ పల్లవైః ।
త్వమపి శ్రద్ధయా భూప భుక్త్యైముక్త్యై చ సాదరం ॥ 39 ॥

శ్రుతాం మద్వదనాత్సమ్యగ్జపే మాం నామమాలికాం ।
ఏవం మృకండు జస్తస్మైదత్వాతాం నామమాలిం ॥ 40 ॥

భుక్తి ముక్తి కరీం కాళహస్తీశ ప్రీతికారిణీం ।
ఇతస్తూత్తర దిగ్భాగే ద్విషడ్యోజన దూరగం ॥ 41 ॥

శ్రీమద్దక్షిణ కైలాసా భిధేయం ముఖ్యస్థలోత్తమం

ఆఖ

# శ్రీకాళహస్తీశ్వరుని శతనామములు

శ్రీమద్దక్షిణకైలాసస్థితం జ్ఞానాంబక పతిం
భరద్వాజ ముఖారాధ్యం భక్తిగమ్యం భజామ్యహం

వన్దే శ్రీ నాగనాగాఖ్య దేవదేవ ముమాపతిం
పశ్చిమాభిముఖ శంభుం కర్పూరాకారభాసురం

వైదికాగమ పంచపూజా ప్రియాత్మనే
శ్రీకాళహస్తి రూపాయ వాయులింగాయ మంగళం

శివః
మహేశ్వరః
శర్వః
రుద్రః
విష్ణుః
పితామహః
సర్వభృత్
దివ్యకైలాస శిఖరేంద్ర నివాస భూః
అఖండ బిల్వచ్ఛదన ప్రియః
లూతార్తి మోచకః 10
సంసార వైద్యః
సర్వజ్ఞః
పరమాత్మా
పరాత్పరః
కాళేభాజం జవధ్వంసీ
సితాభ్ర సలిలాప్లుతః
తేజోనిధిః
జగద్యోనిః
దివ్య మంగళ విగ్రహః
అనేక కోటి బ్రహ్మాండ 20
పిండీకరణ పండితః

పంచబ్రహ్మతనుః
సర్వమంగళాలంకృతాకృతిః
అనాదినిధనః
శంభుః
సచ్చిదానందరూపధృక్
హిరణ్య గర్భ జనకః
జ్ఞాన సూనాంబికా పతిః
మయూరార్తి ప్రహర్తా
రామమోహ నిబర్హణః
వేదాంత వేద్యః 30
కాలాత్మా
విచిత్ర బహుశక్తిమాన్
స్థిరధన్వా
పశుపతిః
సర్వతత్త్వ ప్రబోధకః
శబరాభయదః
గౌరః
శబరేక్షణ పూజితః
సువర్ణముఖరీ తీరవాసీ
విజయ ముక్తిదః 40
అగస్త్యాయ రమేశాది





సురోపాస్యత్వదాయకః
వైదికాగమ పీఠస్థః
మణిజాలార్చన ప్రియః
మణి కర్ణః
హరి బ్రహ్మాఽదృష్టపాద శిరాః
స్వభూః
మృడః
పంచాక్షరాకారః
దుర్గాహేమ రుచిప్రదః
అనంత కళ్యాణ గుణః 50
నీలా కైవల్య కారణః
లింగోద్భవః
విద్యారాశిః
విద్యాపతిః
అనామయః
పంచాక్షరాభిదేయః
సుభగాశోక భంజనః
చంద్ర క్షయ ప్రహర్తా
అర్క మహా పాపాబ్ధి శోషకః
ఆనంద తాండవ కరః 60
సకలామర నాయకః
భర్గః
దుర్గా సమారాధ్యః
శక్ర ప్రస్తుత వైభవః
నేతా
హర హారోద్ధర్తా
చక్ర కిల్బిష మార్జకః
స్కంద సర్వజ్ఞతాహేతుః
పంచధాభిన్న మస్తకః
లక్ష్మీ వినత వామాంఘ్రిః 70
జాపాలా భక్తిగోచరః

మూకమృత్యుంజయార్తిఘ్నః
వృద్ధ బ్రాహ్మణవేష ధృత్
మాయా శివద్విజాకారః
నారదామోద దాయకః
మార్కండేయ హృదంతస్థ
మహాసంశయ భేదకః
సనత్కుమార శుకపరాశర సుపూజితః
విజ్ఞాత దేవలోకోరు శక్తిః
యక్ష వపుర్ధరః
సహస్రదేవ సంవద్యః 80
నీలకంఠ మలాపనుత్
పద్మసేనక - రాజేంద్ర కన్యాయుగళ
సేవితః
తుంగః
రక్షిత సారంగః
భృత చక్రధర ప్రభుః
ధర్మాసనః
వరగుణాభీప్సితార్థ ప్రదాయకః
నిత్యః
బ్రహ్మ పురావాసీ
దేవర్షి నగరాసికః 90
శ్రీవిష్ణునగరా వాసీ
శ్రీమత్పాండ్యపురస్థితః
భీమార్చితః
పితా
భర్తా
భరద్వాజ ప్రపూజితః
ప్రసన్న కాళహస్తీశః
ప్రభాద్యోతిత దిఙ్ముఖః
కుమార కాళహస్తీశః
గోవింద నయనార్చితః 100